Cell: 9440352036
మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
# చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 63 | Sunday 02.02.2025 | Price : Rs.3/- | Pages : 4
అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 63 | ఆదివారం 02.02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

## కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు...
# ప్రజలు సిద్ధం
### : మాజీ మంత్రి పెద్దిరెడ్డి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మీనమేషాలు లెక్క పెడుతున్న కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏపీ మాజీ మంత్రి, వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోసాలతో చంద్రబాబు కాలం వెల్లబుచ్చుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కూటమిని మిగతా 2 లో

## 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన....
# కేంద్రబడ్జెట్
## ఏపీ జీవనాడికి ఊపిరి పోసిన నిర్మలమ్మ
## పథకాలకు భారీ కేటాయింపులు..



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం అంటే ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న దాదాపు 150 పథకాలకు బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. ఆ కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి.

గ్రామీణ ఉపాధి హామీకి రూ. 86 వేల కోట్లు.
ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనకు రూ.19 వేల కోట్లు.
జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌కు రూ.19 వేల కోట్లు
వాటర్ షెడ్ అభివృద్ధికి రూ. 2,505 కోట్లు
కృషి వికాస యోజనకు రూ. 8,500 కోట్లు
ఆయుష్ మిషన్‌కు రూ.1,275 కోట్లు
సమగ్ర శిక్షా యోజనకు రూ. 41,250 కోట్లు
పోషణ్ శక్తికి రూ.12,500 కోట్లు
ప్రధాన మంత్రి స్కూల్ రైజింగ్‌కి రూ. 7,500 కోట్లు
ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.30 వేల కోట్లు
ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయలకు రూ. 7 వేల కోట్లు
ఆయుష్మాన్ భారత్‌కి రూ.9,600 కోట్లు
పోలీసు ఆధునీకరణకు రూ.4,069 కోట్లు
ప్రధాని ఆవాస యోజన (అర్బన్) రూ.19,794 కోట్లు
ప్రధాని ఆవాస యోజన (గ్రామీణ) రూ.54,832 కోట్లు
అమృత్‌కి రూ.10 వేల కోట్లు
స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) రూ. 5 వేల కోట్లు మిగతా 2 లో

## ఐర్లాండ్‌లో...
# రోడ్డు ప్రమాదం..
### ఇద్దరు తెలుగు విద్యార్థులు దుర్మరణం



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఐర్లాండ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మరణించారు. మృతులను పల్నాడు జిల్లాకు చెందిన చెరుకూరి సురేశ్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన చిట్టూరి భార్గవ్‌గా గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన చిట్టూరి సాయిబాబా అయ్యప్పనగర్‌లో నివాసం ఉంటున్నాడు. ప్యూరిఫైడ్ వాటర్ పరికరాల బిజినెస్ చేస్తున్నాడు. అతని పెద్ద కుమారుడు భార్గవ్ (25)ను ఉన్నత చదువుల కోసం మూడేళ్ల క్రితం ఐర్లాండ్‌కు పంపించారు. అక్కడ కార్లోలోని సౌత్‌ఈస్ట్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో మిగతా 2 లో

## కేసీఆర్ అంటే హిస్టరీ..
# రేవంత్ అంటే లాటరీ..
### : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



వికారాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు రేవంత్ రెడ్డి. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం మిగతా 2 లో

## గత ప్రభుత్వం రాష్ట్రాన్ని....
# నాశనం చేసింది

హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది : సీఎం
అన్నమయ్య జిల్లాలో
ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
మోటకట్ల గ్రామంలో
సామాజిక పెన్షన్ల పంపిణీ
లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోల అందజేత -
ప్రజావేదిక సభలో ప్రసంగం



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ ముఖ్యమంత్రి ఇవాళ అన్నమయ్య జిల్లా మోటకట్లలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ మిగతా 2 లో



## దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు...
# కేంద్ర బడ్జెట్..
### నిర్మలమ్మ ప్రసంగంపై హరీశ్‌రావు సెటైర్లు

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** దేశమంటే మట్టి కాదోయె దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా మిగతా 2 లో

## మూలనున్న ముసలమ్మ బటన్ నొక్కుతుండగా, మీరెందుకు...
# నొక్కలేకపోతున్నారు..
### చంద్రబాబుకు ఆర్‌కే రోజా సూటి ప్రశ్న



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైఎస్ జగన్ హయాంలో సంక్షేమ కార్యక్రమాలకు నేరుగా బటన్‌నొక్కి ప్రజల ఖాతాల్లో డబ్బులు వేయడాన్ని తప్పుపట్టిన చంద్రబాబు అధికారంలో ఉండి ఆ పని ఎందుకు చేయలేక పోతున్నారని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి ఆర్‌కే రోజా ప్రశ్నించారు. శనివారం చిత్తూరులో మీడియాతో మిగతా 2 లో

# సంపాదకీయం

## కుంభమేళలో ఎందుకు స్నానం చేయాలి

ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి మన భారత దేశంలో కుంభమేళా జరుగుతుంది. ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో గంగా మధ్యప్రదేశ్ ఉజ్జయినీలో సిప్రా మహారాష్ట్ర నాసిక్‌లో గోదావరి ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునల సంగమంలో కుంభమేళా జరుగుతుంది. ఈ నాలుగు ప్రదేశాల్లో లక్షల జనం అక్కడి నదుల్లో స్నానాలు చేస్తుంటారు. తమ పాపాలు కడిగివేయబడతాయనీ, తమకు స్వర్గద్వారాలు తెరుచుకుంటాయనీ, భవిష్యత్తులో తమకు, తమ కుటుంబానికీ అంతా మంచే జరుగుతుందనీ ఆశపడుతుంటారు. ఆశ పడడంలో తప్పు లేదు గాని మంచి జరుగుతుందన్న దానికి ఆధారాలు లేవు. కుంభమేళా శతాబ్దాలుగా కొనసాగుతున్నా ఆధారాలు మాత్రం ఇప్పటికీ కనిపించడం లేదు ఈ కుంభమేళాకు మూలాలు ఎక్కడ? అది ఎలా ప్రారంభమైంది? కాలక్రమంలో మార్పులు చేర్పులతో, వక్రీకరణలతో అంధ విశ్వాసాలకు ఎలా ఆలవాలమైంది? తెలుసుకోవాలంటే సాధారణ శకం ఏడవ శతాబ్దంలోకి వెళ్లాలి. ఆ కాలంలో ఉత్తర భారత దేశాన్ని ఏక రాజ్యాధికారంలోకి తెచ్చిన చక్రవర్తి హర్షుడి గూర్చి తెలుసుకోవాలి. ఆయన "దాన వీరుడు"గా ఎలా గుర్తింపు తెచ్చుకున్నాడో.. తెలుసుకోవాలి! చక్రవర్తి హర్షుడి పేరు మనకు కొత్తేమీ కాదు. చరిత్ర పాఠాల్లో చదువుకున్నదే !సాధారణ శకం 590 647 మధ్య జీవించినవాడు. 606 నుండి 647 వరకు పరిపాలించినవాడు. ఒకవైపు యుద్ధాలు చేస్తూ సామ్రాజ్యాన్ని విస్తరించడంలోను, ప్రజలను శాంతియుతంగా పరిపాలించడంలోనూ ఆయన తనకు తానే సాటి అని అనిపించుకున్నవాడు. కుంభమేళా ఈ బౌద్ధ చక్రవర్తి హర్షుడు రూపొందించుకున్న సంప్రదాయం.హర్షుడికి 'శిలాదిత్య' అనే బిరుదు ఉండేది. ఏడవ శతాబ్దంలో భారతదేశంలో పర్యటించిన చీనీ యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ రచనల్లో విషయాలు స్పష్టంగా ఉన్నాయి. ఆయన రచనకు తర్వాత కాలంలో హిందీ అనువాదం కూడా అందుబాటులో కొచ్చింది. అందువల్ల ఏమాత్రం అనుమానం లేకుండా, మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. హర్షుడికి యుద్ధ వీరుడిగా ఎంత పేరుందో దాన వీరుడిగా అంతకన్నా ఎక్కువ పేరుంది. దయార్ద్ర హృదయుడు కాబట్టే, ప్రజలు ఆయనను కోరుకుని రాజును చేశారు. తమ ప్రియ బాంధవుడిగా భావించారు. ఆ రోజుల్లో ఆయన చేపట్టిన దానధర్మాలను ఇప్పుడు మనం చేస్తున్న కుంభమేళాకు కొంత సంబంధముంది. ఇప్పుడు మనం చూస్తున్నది వైదిక ధర్మప్రబోధకులు తయారు చేసిన మేళా! హర్షుడు ప్రారంభించినప్పుడు దాని ఉద్దేశం వేరు. హర్షుడి రాజధాని కనౌజ్ (ఉత్తరప్రదేశ్). ఆయన త్రివేణి సంగమానికి వెళ్లి, అక్కడి నుండి అందరికీ దానాలు చేసేవాడు. ఆయన ఇచ్చే దానాలు స్వీకరించాలని జనం దూరదూర ప్రాంతాల నుండి తరలివచ్చేవారు. ఆ ప్రదేశాన్ని 'మహాదానభూమి' అని అనేవారు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. తరువాత స్థానికంగా ఉన్న భిక్షులను, మేధావులను, పండితులను గౌరవించి వారికి కానుకలు ఇచ్చి సాగనంపేవాడు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయ అధ్యాపకుల్ని సత్కరించి కానుకలిచ్చేవాడు. ఆ తర్వాత ఇతర మతాలు పాటించేవారిని కూడా పిలిచి, మర్యాద పూర్వకంగా కానుకలు సమర్పించేవాడు. తరువాత వరుసలో విధవరాండ్రు, దుఃఖితులు, దరిద్రులు, రోగులు, అంగవైకల్యం ఉన్నవారు. ప్రార్థనా స్థలాల్లో పని చేసే మహంతులు, పాండాలు, పూజారుల వంటి వారికందరికీ వరుసగా దానాలు చేసేవాడు. తన చేతి వేళ్లకు ఉన్న ఉంగరాలు, మెడలోని రత్నాల హారాలు మొదలైన వాటిని కూడా దానం చేసేవాడు.ప్రజాధనం ప్రజలకు చేరిందంటే అంతకన్నా సార్థకత ఏముంది?" అని ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునేవాడు. ఇలాంటి విషయాలన్నీ హ్యూన్‌త్సాంగ్ నోట్స్ వల్ల తెలుస్తున్నాయి. హర్షచక్రవర్తి దానగుణం ఏ స్థాయిలో ఉండేదో తెలుసుకోవడానికి ప్రచారంలో ఉన్న ఒక కథను పరిశీలిద్దాం ఒకసారి ఆయన త్రివేణి సంగమం చేరుకుని మహాదాన భూమి నుండి దానాలు చేశాడు. వంటి మీద ఆభరణాలు, చేతి ఉంగరాలు పైన ఉన్న వస్త్రాలు అన్నీ దానం చేశాడు. మొలకు ధోవతి తప్ప ఏమీ మిగలలేదు. అప్పుడు ఒకడు వచ్చి 'రాజా' అని చేయి చాపాడు. అప్పుడు ఇక ఏం చేయాలో తోచక, హర్షుడు పక్కన ఉన్న మహిళను అభ్యర్థించి ఓ కండువా తీసుకున్నాడు. ఆ కండువా తను చుట్టుకుని తన విలువైన ధోవతిని ఆ చేయి చాపి నిలుచున్నవాడికి అందించాడు.ఒంటి మీద ఉన్న గుడ్డలతో సహా ఆయన ప్రజలకు దానం చేసే వాడని ఆ కథ చెపుతుంది. దాని ఆధారంగా వైదిక ప్రబోధకులు నగ్న సన్యాసుల్ని, నాగ బాబాల్ని, అఘోరాల్ని కుంభమేళాలో చేర్చారు. ఉన్నదంతా ప్రజలకు, సమాజానికి దానమివ్వాలని శిలాదిత్య హర్షచక్రవర్తి చెపితే, దాన్ని కుంభమేళాగా మార్చి నీటిలో మునిగితే చాలు సర్వపాపహరణ జరుగుతుందని ఊదరగొట్టారు. హర్షుడు ప్రారంభించిన ఆ సంప్రదాయం ఆయన తర్వాత కూడా కొంత కాలం కొనసాగింది. జమీందారులు, ధనవంతులు, కొందరు ఆ మహాదాన భూమికి వచ్చి, నదీ స్నానాలు చేసి తమ దగ్గరున్న ధనం, బంగారం దానం చేసి వెళ్లేవారు. కాలక్రమంలో దానాలు ఆగిపోయి ఉట్టి స్నానాలు మిగిలాయిప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు మహా కుంభమేళా అనేది జీవితంలో ఒక్కసారి చూసే కార్యక్రమం. 2025 మహా కుంభమేళా 144 ఏళ్లకు వచ్చేది. పూర్ణ, అర్ధ కుంభానికి భిన్నంగా మహా కుంభమేళా ఉంటుంది. ఇది ప్రత్యేకమైనది. శక్తితో నింపుతుంది. లక్షలాదిమంది భక్తులు, సాధువులు, సన్యాసులు ప్రయాగ్ రాజ్ లో మహాకుంభమేళలో స్నానాల చేస్తారు. ఈ కుంభమేళాలో ప్రత్యేకంగా నిలిచే అఖారాల గురించి తప్పక ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. భారతదేశంలో ఆక్రమదారులు, దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాడినప్పుడు అఖారాలు, సాధువులు హిందూ విశ్వాసాన్ని రక్షించడానికి వారి దంతాలు, గోర్లతో పోరాడారని చెప్తారు. మహా కుంభమేళలో కనపడే ఆరు అత్యంత, ప్రసిద్ధ అఖారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వీళ్ళు చాలా ప్రసిద్ధి చెందిన పురాతమైన అఖారాలు. వీళ్ళు శైవ సంప్రదాయానికి చెందిన వారు. శివుడుని రక్షకుడిగా, పరిరక్షకుడిగా ఆరాధిస్తారు. నాగ సాధువులకు ప్రసిద్ధి చెందారు. ఒంటిపై బూడిదను పూసుకుంటారు. కొన్నిసార్లు శరీరంపై ఒక్క వస్త్రం తప్ప ఇంకేమీ ఉండదు.అఖారా సాధువులు ఆధ్యాత్మిక మేధోజ్ఞానోదయం పై దృష్టి పెడతారు. ఆధ్యాత్మికత, అభ్యాసం, సామాజిక కారణాలు ఇంకా ఎన్నో వాటిల్లో నిష్ణాతులైన సాధువులని వీళ్ళు తీసుకు వస్తారు. సన్యాసం గురించే కాదు జ్ఞానం, గ్రంథాల అధ్యయనం, బోధన గురించి కూడా వీరు చెప్తారు.ధ్యానం, యోగా, స్వీయ క్రమశిక్షణకు సంబంధించినది ఆధ్యాత్మిక అభ్యాసాల ద్వారా ఆత్మ అంతర్గత ప్రయాణం పై దృష్టి పెడతారు. వీరి సమూహం ఆదిశంకరాచార్యులచే నిర్వహించబడిందని.. కపిల మహామునిచే స్థాపించబడిందని చెప్తారు.కూడా శైవ సంప్రదాయాన్ని పాటిస్తారు. మహా కుంభ సమయంలో అఖారా సాధువులు ఆచారాలు, ఊరేగింపుల్లో పాల్గొంటారు. వినయం, భక్తితో వీరు జీవిస్తారు.విష్ణువుని ఆరాధిస్తారు. నిర్మోహి అఖారా సన్యాసులు శ్రీరాముని పట్ల భక్తికి ప్రసిద్ధి చెందారు. రామాయణ బోధనలతో జీవిస్తారు. భారతదేశంలో రామ మందిర ఉద్యమంలో కూడా భాగం అయ్యారు.నాధ్ సంప్రదాయంలో ఒక భాగం. శైవమతం, యోగా, తంత్ర సంప్రదాయాలను నమ్ముతారు. యోగి అయిన గురు గోరఖ్నాథ్ వంశానికి చెందిన వారు. యోగా, సన్యాసి అభ్యసల పట్ల అంకితభావానికి వీరు ప్రసిద్ధి చెందారు.

# 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన...

స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) రూ.7,192 కోట్లు
అర్బన్ ఛాలంజ్ ఫండ్ రూ.10 వేల కోట్లు
పీఎం కృషీ సించాయి యోజన రూ. 8,260 కోట్లు
నదుల అనుసంధానానికి రూ. 2,400 కోట్లు
పోలవరం ప్రాజక్టుకు రూ. 5,936 కోట్లు
జలజీవన్ మిషన్ (గ్రామీణ తాగునీటి) రూ. 67 వేల కోట్లు
పన్ను మినహాయింపుల కోసం రూ. 22,600 కోట్లు
అంగన్‌వాడీ రూ. 21,960
పంటల భీమా రూ.12,242 కోట్లు
పీఎం ఆశా రూ. 6,941 కోట్లు
పీఎం కిసాన్ రూ. 63,500 కోట్లు
పత్తి టెక్నాలజీ మిషన్ రూ.500 కోట్లు
పప్పు ధాన్యాల మిషన్ రూ. వెయ్యి కోట్లు
పండ్లు, కూరగాయల మిషన్ రూ. 500 కోట్లు
హైబ్రిడ్ విత్తనాల మిషన్ రూ. 100 కోట్లు
మఖనా బోర్డుకు రూ.100 కోట్లు
యూరియా సబ్సిడీ రూ.1,18,900 కోట్లు
పోషకాహార సబ్సిడీ రూ. 49 వేల కోట్లు
కొత్త పారిశ్రామిక పార్క్‌లకు రూ. 2,500 కోట్లు
టెలికం మౌలిక సదుపాయలకు రూ. 28,400 కోట్లు
గరీబ్ కళ్యాణ్ యోజన రూ. 2 లక్షల 3 వేల కోట్లు
రక్షణ పరిశోధనలకు రూ.14,924 కోట్లు
విమానాలు, ఏరో ఇంజన్లకు రూ. 48,614 కోట్లు
రక్షణ నిర్మాణాలకు రూ. 11,452 కోట్లు
నావెల్ ఫ్లీట్ రూ. 24,391
సెమీ కండక్టర్స్ వ్యవస్థ ఏర్పాటు రూ. 7 వేల కోట్లు
ఇండియా ఎఐ మిషన్ రూ. 2 వేల కోట్లు
మెట్రో ప్రాజక్టులు రూ.31,239 కోట్లు
పోలీసు మౌలిక వసతులకు రూ. 4,379
కొత్త ఉద్యోగాల సృష్టికి రూ. 20 వేల కోట్లు
కుసుం రూ. 2,600 కోట్లు
సూర్య ఘర్ రూ. 20 వేల కోట్లు
పేదలకు ఎల్‌పిజి కనెక్షన్లకు రూ. 9,100 కోట్లు
కొత్త రైల్వే లైన్లకు రూ. 32,235 కోట్లు
డబ్లింగ్‌కి రూ. 32 వేల కోట్లు
రోలింగ్ స్టాక్ రూ. 45,530 కోట్లు
జాతీయ రహదారులకు రూ. 1, 70, 266 కోట్లు
మంత్రిత్వ శాఖ ద్వారా రహదారులకు రూ.1,16,292 కోట్లు
సైన్స్ అండ్ టెక్నాలజీలో పరిశోధనలకు రూ.20 వేల కోట్లు
ఏకలవ్య మోడల్ స్కూల్స్ రూ. 7,089
ఖేలో ఇండియా రూ. 1000 కోట్లుగా కేటాయించారు.

**ఏపీ జీవనాడికి ఊపిరి పోసిన నిర్మలమ్మ**

ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం అంచనా సవరణకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ఈ ప్రాజెక్టు 41.15 మీటర్ల వరకు నీరు నిలిపేందుకు సవరించిన అంచనాల మేరకు రూ.30,436.95 కోట్లతో నిర్మాణానికి కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రకటించారు. ఇక ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన బ్యాలెన్స్ గ్రాంట్ రూ.12157.53 కోట్లు అని నిర్ధారించింది. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.5936 కోట్లు కేటాయించినట్లు వివరించింది. అయితే గతేడాది కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12 వేల కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. అలాగే పోలవరం ప్రాజెక్ట్‌ను 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. శనివారం బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా తన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులకు సంబంధించిన నిధుల కేటాయింపును ఆమె గణాంకాలతో సహ వివరించారు. అందులోభాగంగా గతంలో ప్రకటించిన పోలవరం ప్రాజెక్ట్ నిధుల వివరాలను తెలిపారు. ఈ పోలవరం ప్రాజెక్టు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల మధ్య నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ హోదా కల్పించిన విషయం విధితమే.. 2024, మే – జూన్ మాసాల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం రాజధాని అమరావతి పనులు ఊపందుకొన్నాయి. అలాగే రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు వేగవంతమయ్యేందుకు ఆస్కారం ఏర్పాడింది. మరోవైపు ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఆ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి తాము కట్టుబడి ఉంటామని వారు ప్రకటించారు. అందులోభాగంగా ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లోనే కాకుండా.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను సాధారణ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం భారీ కేటాయింపులు చేసింది.

**కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు ఇవే..!**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ లో ఏపీకి పలు కేటాయింపులు చేశారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్ కి ప్రాధాన్యతనిచ్చారు.

**ఏపీకి కేటాయింపులు ఇవే:**

పోలవరం ప్రాజెక్టుకు – రూ. 5,936 కోట్లు
పోలవరం ప్రాజెక్ట్ కు బ్యాలెన్స్ గ్రాంట్ – రూ. 12,157 కోట్లు
విశాఖ స్టీల్ ప్లాంట్ కు – రూ. 3,295 కోట్లు
విశాఖ పోర్ట్ కు – రూ.730 కోట్లు
రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ. 240 కోట్లు
జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కు – రూ. 186 కోట్లు
లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ఆపరేషన్ కు – రూ. 375 కోట్లు
ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి – రూ. 162 కోట్లు
ఏపీ ఇరిగేషన్, లైవ్లీహుడ్ ఇంప్రూవ్ మెంట్ ప్రాజెక్ట్ రెండో దశకు – రూ.242.50 కోట్లు.

# కేసీఆర్ అంటే హిస్టరీ..

అయిండు.. ఇక ఆగుతలేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యా నాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. మా భూములు మాకే కావాలని ఇవాళ లగచర్లలో గిరిజన రైతులు కొట్లాడుతున్నాం అంటే మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఇంకో నాలుగేండ్లకు ఎన్నికలు వచ్చినప్పుడు మీ దయ ఎవరికి ఉంటే వాళ్లు గెలుస్తారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు కామన్. ఇవాళ రాష్ట్రం ఏర్పడ్డాక 10 ఏండ్లు పాలించం. కేసీఆర్ చంటి పిల్లను సాదుకున్నట్లు తెలంగాణను సాదుకున్నాం.. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపాం. తండాలను గ్రామపంచాయతీలు చేశాం. కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. పరిపాలన ఫలాలు మీ ముంగిటకు రావాలని వికేంద్రీకరణ చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు.

**ఆఖరికి సఫాయి సిబ్బందికి కూడా పైసలు పడట్లేదు**

పదేండ్ల పాటు అద్భుతంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు తీసుకెళ్లాం. రైతుబంధు లాంటి కార్యక్రమం దేశంలో ఎవరూ అమలు చయలేదు. ఓట్ల కోసం మేనిఫెస్టోలో పెట్టకపోయినప్పటికీ.. రూ. 73 వేల కోట్లు రైతు బంధురూపంలో, రూ. 28 వేల కోట్లు రుణమాఫీ రెండు దఫాలుగా చేశాం. నాట్లేసే సమయంలో రైతుబంధు నిధులు వేసేటోళ్లం. అప్పుడు టింగ్ టింగ్ మని చప్పుడు వచ్చేది.. ఇప్పుడు టకీటకీ అని వస్తాయని రేవంత్ రెడ్డి అంటున్నడు. కానీ పైసలు ఎవరికీ పడలేదు. తులం బంగారం, రూ. 2500, స్కూటీలు, స్కాలర్ షిప్స్, రైతుబంధు, ఆఖరికి సఫాయి సిబ్బందికి పైసలు పడట్లేదు అని కేటీఆర్ తెలిపారు.

**రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదు**

రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదు. కానీ మనకు సంస్కారం ఉంది కాబట్టి ఆయనలా మాట్లాడం. కేసీఆర్ నువ్వు కొట్టుడు కాదు.. కట్టె లేకుండా నిలబడు అంటున్నడు. సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడు. కేసీఆర్ నిలబడడం కాదు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దేశం ముందు సమున్నంగా నిలబెట్టిండు.. కేసీఆర్ కట్టె లేకుండా నిలబడుతడు.. రేవంత్ రెడ్డి కమిషన్ తీసుకోకుండా ప్రభుత్వాన్ని నడుపు దమ్ముంటే అని కేటీఆర్ సవాల్ విసిరారు.

**కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు..**

కేసీఆర్ కొడితే ఎట్ల ఉంటదో.. నీ పాత గురువు, ఇప్పుడు నీ గురువు తల్లిని అడుగు. కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు. కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ.. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయితే ఆగతలేదు. నీ కంటే ముందు చాలా మంది సీఎంలుగా చేశారు. కేసీఆర్ పేరును నీవు కాదు కదా.. కాంగ్రెస్ తాత జేజమ్మలు దిగివచ్చినా మరిపించలేరు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం ఈ రాష్ట్రం ఎవరు తెచ్చారంటే కేసీఆర్ అంటరు. తిట్ల పురాణం బంద్ చేయ్.. హనీమూన్ పీరియడ్ కూడా అయిపోయింది. కొత్తగా రేవంత్ రెడ్డి సీఎం అయిండు కాబట్టి ఏమన్న చేస్తడోమే అనుకున్నాం.. కానీ ఏం చేయలేదు. ఇక సినిమా ఉన్నది ముంగిట. కేసీఆర్ అసెంబ్లీకి రా అంటున్నడు రేవంత్ రెడ్డి. నీకు దమ్ముంటే లగచర్లకు రా.. నీ సంగతి ఏంటో చెప్తరు.. సెక్యూరిటీ లేకుండా రా.. నీవు వస్తవో రావో తెలియదు కానీ త్వరలోనే పక్కా కొడంగల్‌కు దండయాత్రలా వస్తాం. భాజప్తా పోయి కొడంగల్‌లో మీటింగ్ పెడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు...

అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం.

**బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా?**

2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది..**

కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

**ఏడాదిలో 30 సార్లకు పైగా ఢిల్లీకి.. ఏం సాధించారో ముఖ్యమంత్రి..?**

ఏడాది కాలంలో 30 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లారు. ఏం సాధించారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగింది. నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయింది అని హరీశ్‌రావు విమర్శించారు.


**ఆ రోజొకటి వస్తుందని కేసీఆర్ ఎప్పుడూ చెప్పేవారు..**

సంకీర్ణ యుగంలో, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు స్థానిక పార్టీల మద్ధతు కీలకం అయ్యే రోజొకటి వస్తుందని కేసీఆర్ ఎప్పుడూ చెప్పేవారు. కేంద్రానికి మద్ధతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది. ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్‌లో బిహార్‌కు మరిన్ని వరాల జల్లు కురిపించారు.

బిహార్‌లో మఖాన బోర్డు ఏర్పాటు, మిథిలాంచల్‌లో వెస్టర్న్ కోసి కెనాల్, ఐఐటీ పాట్నా విస్తరణ, బిహార్‌లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**కేంద్రం మెప్పు కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు..**

కానీ, నమ్మి 16 సీట్లలో కాంగ్రెస్, బీజేపీలను గెలిపిస్తే, ఇద్దరూ కలిసి తెలంగాణకు మొండి చెయ్యి ఇచ్చారు. 8 మంది బిజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు. కేంద్రం ఇతర రాష్ట్రాలకు కేటాయింపులు చేయడం సంతోషం.. ఇందులో మాకు ఎలాంటి బాధ లేదు. కానీ తెలంగాణ పరిస్థితి ఏమిటో కాంగ్రెస్, బిజేపీ ఎంపీలు చెప్పాలి. తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి? ప్రశ్నించాల్సిన కాంగ్రెస్, బిజేపీ ఎంపీలు మౌనం దాల్చారు. కేంద్రం మెప్పు కోసం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు. తెలంగాణకు ప్రయోజనాల కోసం, తెలంగాణ ప్రజల కోసం ఎప్పటికైనా పోరాడేది బిఆర్ఎస్ పార్టీయేనని మరోసారి రుజువైంది. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో బిజేపీ, కాంగ్రెస్ పార్టీలు వైఫల్యం చెందుతున్నాయన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



## ఐర్లాండ్‌లో...



ఎంఎస్ చదువుతున్నారు. అలాగే పల్నాడు జిల్లా రొంపిచర్లకు చెందిన చెరుకూరి రామకోటయ్య పెద్దకుమారుడు సురేశ్ (26) ఉన్నత చదువుల కోసం ఏడాది కిందట ఐర్లాండ్‌కు వెళ్లారు. వీరిద్దరూ అక్కడే ఇద్దరు స్నేహితులయ్యారు. ఈ క్రమంలోనే శుక్రవారం (జనవరి 31) రాత్రి వీరిద్దరూ మరికొంతమంది స్నేహితులతో కలిసి కారులో బయటకు వెళ్లారు. ఆ సమయంలో భారీగా మంచు కురవడంతో వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో కారుతో సహా వారు లోయలో పడిపోయారు. ఈ ప్రమాదంలో భార్గవ్, సురేశ్ ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన వారికి తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తోంది.

## మూలనున్న ముసలమ్మ బటన్ ....

ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తుందని, తల్లికి వందనం కోసం 80 లక్షల మంది పిల్లలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ బటన్ నొక్కడం ఏమైనా గొప్పా అని గతంలో విమర్శించినా చంద్రబాబు, నేడు మూలనున్న ముసలమ్మ బటన్ నొక్కుతుండగా మీరెందుకు నొక్కలేకపోతున్నారని సూటిగా ప్రశ్నించారు . రాష్ట్ర ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులెత్తేస్తే డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఎందుకు మాట్లాడడం లేదని ఏడాదిగా ఇవ్వాల్సిన తల్లికి వందనం, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, ఫ్రీ బస్, ఆడబిడ్డ నిధి మీరు ఇస్తారా? లేక మీ చంద్రబాబు ఇస్తారా? సమాధానం చెప్పాలని ప్రభుత్వం అప్పుల్లో ఉన్నాగాని సూపర్ సిక్స్‌లను అమలు చేయకపోతే కాలర్ పట్టుకుని అడగాలని మంత్రి నారా లోకేష్‌కు ఏ కాలర్ పట్టుకుని అడగాలని నిలదీశారు.

## కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు...



ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడు నెలల కూటమి పాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు, మోసాలు, అక్రమ కేసులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని నాయకులకు పిలుపునిచ్చారు. త్వరలోనే వైఎస్ జగన్ ప్రజల్లోకి రానున్నారని వివరించారు. ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక ఇబ్బందులున్నా కూడా చెప్పిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించామని వివరించారు.

## గత ప్రభుత్వం రాష్ట్రాన్ని....



తిరిగి సామాజిక పెన్షన్లను స్వయంగా అందించారు. ఓ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆటోడ్రైవర్లతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోటకట్ల గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారని వైసీపీ నాయకత్వంపై మండిపడ్డారు. అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లామని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు ఐదేళ్లు నష్టపోయారని, ప్రజల్లోనూ ఆలోచనా విధానం మారాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక, హైదరాబాదులో అడుగడుగునా తన కృషి ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. అప్పుడు హైదరాబాదును అభివృద్ధి చేశాం... ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నడుం బిగించామని అన్నారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాటతో భ్రష్టుపట్టించారని విమర్శించారు. యువతకు సరైన భవిష్యత్ ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసే సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు మండలాల పరిధిలో టెక్ టవర్లు నిర్మిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తుండడం శుభసూచకం అని, ఆరు నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ తో ముందుకెళుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యమని తెలిపారు.

## కుప్పం పబ్లిక్ స్కూల్ నందు....

# విద్యార్థులకు తినుబండారాల పోటీలు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 01: కుప్పం పట్టణంలోని కుప్పం పబ్లిక్ స్కూల్ నందు విద్యార్థులకు తినుబండారాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా విద్యార్థులు పలు రకాల పిండి వంటలను, తినుబండారాలను ప్రదర్శించారు. ఈ తినుబండారాలను పరిశీలించిన నిర్వాహకులు, తినుబండారాల తయారీ విధానాన్ని, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోటీ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులకు సాంప్రదాయమైన తినుబండారాలను పరిచయం చేస్తూ, పౌష్టికాహారం పై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు.

## రుణాల మంజూరుకు .....

# బ్యాంకర్లు సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 01: కుప్పం మున్సిపల్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం రుణాల మంజూరు పై వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. రుణాల మంజూరు కోసం బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య క్షత్రియ, బ్రాహ్మణ కాపు కులస్తులు రుణాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్జీదారులకు 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు ఉండాలని, ఇందులో కాపు కులస్తులకు మాత్రం 21 నుంచి 50 సంవత్సరాలు వయసు ఉండాలన్నారు. ఈనెల ఏడవ తేదీ లోపు సంబంధిత సచివాలయాలలో డిజిటల్ అసిస్టెంట్ సహకారంతో సంబంధిత వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని కమీషనర్ శ్రీనివాసరావు కోరారు. బ్యాంకర్లు బీసీ రుణాల మంజూరుకు సహకరించి లబ్ధిదారులకు రుణాలు విస్తృతంగా అందించాలని కోరారు.ఆధార్,రేషన్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు ఫోటోలు తీసుకుని ఆన్ లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని కోరారు.అర్హత కలిగిన వారు అందరూ ధరకాస్తు చేసుకోవాలని కమీషనర్ శ్రీనివాసరావు కోరారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని ......

# విజయవంతం చేయండి

### కుప్పం మండల అధ్యక్షులు మురుగేష్





కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 01: లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం ఎస్ పి కుప్పం మండల అధ్యక్షులు మురుగేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమం ఈనెల 7వ తేదీ హైదరాబాదులో జరగనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి కుప్పం మండలంలోని మాదిగ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునికృష్ణ, గంగరాజులు, ఉమా శంకర్, రాజేష్, బాలాజీ, కుమరేష్, అల్లప్ప , నవీన్, చిన్న మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే పుంగనూరు నియోజక వర్గంలో.....

# 'జనంలోకి జనసేన' బహిరంగ సభ

### ముఖ్య అతిథిగా హాజరు కానున్న పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 02: కుప్పం పట్టణంలోని జనసేన కార్యాలయం లో పత్రికా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు నరేష్ మాట్లాడుతూ "జనంలోకి జనసేన" కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజ కవర్గంలో నిర్వహించనున్న బహిరంగ సభలో జనసేన పార్టీ ప్రధాన కార్య దర్శి కె. నాగబాబు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సోమల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బహిరంగ సభ నిర్వ హిస్తారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ కుమార్, తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, చిత్తూరు జిల్లా నాయకులు, పుంగనూరు నియోజక వర్గం నాయకులు పాల్గొంటారు. ఈ కార్య క్రమాన్ని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.


జనసేన JANASENA

31.01.2025

2వ తేదీన పుంగనూరు నియోజక వర్గంలో

'జనంలోకి జనసేన' బహిరంగ సభ

• ముఖ్య అతిథిగా హాజరు కానున్న పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు

ANDHRA PRADESH
D.NO. 11-1402, Sri Lakshmi Narasimha Colony, Mangalagiri, Andhra Pradesh - 522503, India

TELANGANA
Plot No. 72, Prashasan Nagar, Jubilee Hills, Hyderabad, Telangana - 500033, India. Contact : 91-40-23545990

www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty




## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన కుప్పం నియోజకవర్గ ......

# టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి01 : కుప్పం మండలం మటార్లపల్లి గ్రామంలో శనివారం కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు భూమి పూజ చేసి రోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగా కుప్పం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణ పరిధిలో, నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు మొదలైందని అన్నారు. పలుచోట్ల రోడ్డు నిర్మాణాలు, మరమ్మతులు, బోరు బావులు తవ్వించడం, ప్రత్యేకంగా పట్టణ పరిధిలో రోడ్డు విస్తరణ పనులకు ప్రణాళికలు సిద్ధం చేయడం వంటివి జరిగాయి అన్నారు. ఇందులో భాగంగానే మటార్లపల్లి గ్రామంలో సైతం సీసీ రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు డాక్టర్ వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మహేంద్ర బాబు, విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, రాజారామ్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జ్ సుబ్రమణి, స్థానిక పార్టీ అధ్యక్షులు మురళి, బూత్ ఇంచార్జ్ జయప్ప, నాగరాజు, నాయకులు జెకె సంతోష్, వసనాడు సుబ్బు, బాలాజీ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## వానర సైన్యానికి ......

# ఆకలి తీరుస్తున్న దియా డాన్స్ సమస్త చైర్మన్

రామకుప్పం,చిత్తూరు ఎక్సప్రెస్, ఫిబ్రవరి 01: కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండల కేంద్రంలోని శ్రీ వల్లి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద కోతులకు దియా ఫౌండేషన్ అధినేత అరటి పండ్లు బిస్కెట్లు ఆహార పదార్థాలను తమవంతుగా ప్రతిరోజు ఏదో ఒక విధంగా వానర సైన్యాన్ని ఆదుకుంటున్నాడు ఒకవైపు డాన్స్ పిల్లలకు నేర్పిస్తూ అప్పుడప్పుడు మంచి కార్యక్రమాలతో పిల్లలకు బహుమతులు ఇస్తూ మండల పరిసరాల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాలకు కూడా వెళ్తూ అభివృద్ధి చెందుతున్నటువంటి దినేష్ ను మరింత ప్రోత్సహించి ముందుకు సాగాలని చుట్టుపక్కల గ్రామస్తులు తన వంతు సహాయం పొందుతున్న టువంటి ప్రతి ఒక్కరు కూడా హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన కళాకారులను మానవతా వాదీని మరింత అభివృద్ధి చెందే విధంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నా మంటూ వాట్సాప్ ఫేస్బుక్ ల్లో



స్నేహితులు తదితరులు కోరుకుంటున్నారు ఇందులో పవన్,గంగా,రవి మోహన్ టీం వాళ్ళు పాల్గొన్నారు.

# కుప్పం డిగ్రీ కళాశాలలో వార్షిక క్రీడోత్సవాలు

### విజయవంతంగా ఖేలో కెడిసి

కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 01: కుప్పం డిగ్రీ కళాశాలలో శనివారం నాడు జరిగిన ఖేలో కెడిసి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బిసి నాగరాజు, కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సాగర్ రాజులు విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు ప్రసంగిస్తూ విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించారు. ముఖ్యంగా క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక దృఢత్వం ఏర్పడుతుందని, నాయకత్వ లక్షణాలు పెరుగుతుందని తెలిపారు. అదే క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో సైతం ప్రత్యేక గుర్తింపు




ఉంటుందని, తద్వారా త్వరితగతిన ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఎస్వీ యూనివర్సిటీ వారు నిర్వహించిన క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన తమ కళాశాల విద్యార్థులను అభినందిస్తూ, బహుమానాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్ అందించిన ఘనత టిడిపి దే

### కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 01: రాష్ట్రంలో సామాజిక పెన్షన్ తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శనివారం ఉదయం నుండే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం మొదలయ్యింది. ఇందులో భాగంగా కుప్పం నియోజకవర్గంలోని గ్రామ గ్రామాలలో, పట్టణంలో సైతం స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి లబ్ధిదారుల వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుప్పం పట్టణం కొత్తపేటలో పెన్షన్ పంపిణీ చేసిన నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, తెలుగువారి ఆత్మగౌరవాన్ని వెలుగెత్తి చాటడానికి తెలుగుదేశం పార్టీని ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించినట్టు తెలిపారు. సమాజంలో వయోవృద్ధులు, ఒంటరి మహిళలు, ప్రత్యేక ప్రతిభావంతులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సహాయార్థం ఆనాడు అన్న ఎన్టీఆర్ పెన్షన్ పథకాన్ని తీసుకువచ్చినట్టు తెలిపారు. ఆనాటి నుండి ఎన్ని ప్రభుత్వాలు మారిన, ఎంతమంది ముఖ్యమంత్రులు వచ్చినా పెన్షన్ పథకాన్ని కొనసాగించడం జరిగిందన్నారు. 2014 వరకు 200 రూపాయలుగా ఉన్న పెన్షన్ ను అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్కసారిగా 2000 రూపాయలకు పెంచడం 2000 రూపాయలకు పెంచడం హర్షించదగ్గ విషయం అన్నారు. అయితే 2019లో అధికారం చేపట్టడానికి వైసిపి ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారులకు 3000 రూపాయలు అందిస్తానని తప్పుడు ప్రచారం చేసినట్టు ఆరోపించారు. అయితే వైసిపి అధికారం చేపట్టి జగన్ మోహన్ రెడ్డి




రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైన అనంతరం పెన్షన్ అందించడంలో మాట తప్పడం లబ్ధిదారులను మోసగించడమే అన్నారు. కేవలం వెయ్యి రూపాయల పెన్షన్ ను విడతలవారీగా పెంచుతూ ఐదు సంవత్సరాల కాలంలో లబ్ధిదారులను మోసగించినట్లు ఆరోపించారు. అయితే 2019లో తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఎన్నిక కావడం జరిగిందని, ఆయన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తొలి మాసంలోనే పెన్షన్ లబ్ధిదారులకు 4వేల రూపాయలు అందించడం ఆయన నిజాయితీకి నిదర్శనం అన్నారు. ప్రతినెలా ఒకటవ తారీకున తమ ఇంటి వద్దకే పెన్షన్ అందడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మణి, లోకేష్, ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకిచ్చిన ......

# పదవులు తాత్కాలికంగా రద్దు.

### డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా వెల్లడి.



హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 01: గడిపిన రెండు రోజుల క్రితం జనవరి 29 న శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయ కులకు మండల కన్వీనర్లుగా, కార్యదర్శు లుగా తదితర పదవులు కేటాయిస్తూ నా ఆధ్వర్యంలో హిందూ పురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అర్హత పత్రాలు అందజే యడం జరిగిందని అయితే ఈ పదవులు ఇచ్చే మునుపు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టా నం నుండి అనుమతులు పొందవలసి ఉంటుందని నాకు తెలిసిందని అందు కోసం మొన్న ఇచ్చిన పదవులను తాత్కా లికముగా రద్దు పరుస్తున్నట్లు శ్రీసత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా తెలియజేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మి లమ్మ నేతృత్వంలో అధిష్టానం నుండి పైన ఇచ్చిన పదవులు పూర్తి అనుమతులు తీసుకొని అవే పదవులు యధావిధిగా అదే నాయకులకు కొనసాగించడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ విషయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అన్యధా భావించకుండా నాకు సంపూర్ణ సహకారాలు అందిస్తారని మనస్ఫూర్తిగా ఆయన కోరారు.

## త్రాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు ధన్యవాదాలు తెలిపిన...


# దళితవాడ ప్రజలు..



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 01: కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట 14 వార్డులో దాహం తీర్చిన తేదాపా నాయకులు. వివరాలలోకి వెళితే 14 వార్డు లోని దళితవాడ, కుర్మయిపురంలోని ప్రజలు త్రాగటానికి నీరు లేక తీవ్ర ఇబ్బందిగా ఉండేది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు గౌరవ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు నీటి సమస్య తీర్చాలని ఆదేశాలు ఇవ్వడంతో. మునిసిపల్ సిబ్బంది నూతన నీటి కొళాయిలు బిగించి ప్రజలకు త్రాగునీరు అందించడంతో దళిత వాడ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి వేయించి. శాశ్వతంగా నీటి సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కి ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం,తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు రాజ్ కుమార్, సతేంద్రశేఖర్, కొత్తపేట ఇంచార్జ్ ముఖేష్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదాపా నాయకులు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మునెప్ప 15వ పార్టీ అధ్యక్షులు సుకుమార్ ,బూతు ఇంచార్జ్ రాహుల్, మనోహర్, నవీన్, వాటర్ మెన్ భరత్ పాల్గొన్నారు.

## కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో .....

## కేజీబీవీలో పరీక్షా సామాగ్రి వితరణ కార్యక్రమం



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 01: కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నాడు కుప్పం మండలంలోని పరమసముద్రం వద్ద గల కేజీబీవీ లో పరీక్షా సామాగ్రి వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ చైర్మన్ డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ మెలగాలి అని అన్నారు. అదేవిధంగా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని అన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి,ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే 75 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి చైర్మన్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సౌత్ ఇండియా ఇంచార్జి మనోహర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సోషల్ మీడియా ఇంచార్జి హరీష్,ఇమ్రాన్,ప్రిన్సిపాల్ విజయ శ్రీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిష్ణారెడ్డి కుటుంబీకులను....

# పరామర్శించిన ఎమ్మెల్యే

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 01: పలమనేరు పెద్దపంజాణి మండలం తుర్లపల్లి పంచాయతీ నగిరేపల్లికి చెందిన సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి వారం రోజుల క్రితం గుండెపోటుకు గురై ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో పలమనేరు శాసన సభ్యులు శనివారం నగిరే పల్లికి చేరుకొని మృతుని కుటుంబీకులను ఆయన పరామర్శించారు. పార్టీ కోసం క్రిష్ణారెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన భరోసా కల్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు రోజా రెడ్డి, నాగరాజు రెడ్డి, మణి, బాలాజీ తదితరులు ఉన్నారు.



### ఎస్ఆర్ పురం మండల.....

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నాదముని రెడ్డి



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 01: ఎస్ ఆర్ పురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నాదముని రెడ్డి ఏబుజ్జి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు శనివారం ఎస్ఆర్ పురం మండలం ఎస్ ఎల్ వి కళ్యాణమండపం లో ఎస్ ఆర్ పురం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు అలాగే నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ నియోజకవర్గ ఇన్చార్జి రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు తులసిమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుబ్బరాయుడు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించిన.....

## వి ఎస్ ఎన్ సిద్దార్థ విద్యార్థి




పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 01: అన్నమయ్య పీలేరు మా విద్యార్థి చెతన్ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి, దేశ వ్యాప్తంగా 2 లక్షల మందికి పైగా విద్యార్థు లు పాల్గొన్న ప్రతిష్టాత్మక లీడ్ ఛాంపియన్షి ప్ 2024లో జాతీయ స్థాయిలో రెండవ బహుమతి గెలుచుకోవడం నిజంగా గర్వించదగిన విషయం అన్నారు.చెతన్ చూపించిన అంకితభావం,ఆత్మవిశ్వాసం,మేధస్సు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని. ఈ విజయం వీఎస్ఎన్ స్మార్ట్ కిడ్జ్ విద్యా ప్రమాణాలకు అద్దం పడుతుంద న్నారు.ఈ సందర్భంలో వీఎస్ఎన్ సిద్ధార్థ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత్రి శ్రీమతి వి.మాధవి శ్రీనివాసులు నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ “చెతన్ సాధించిన ఈ ఘనత మా విద్యార్థులు, బోధనా సిబ్బంది అందరూ కలసికట్టుగా చేసిన కృషికి ప్రతి ఫలమే జాతీయ స్థాయిలో మా విద్యార్థి రెండో బహుమతి గెలుచుకోవడం ఎంతో గర్వకారణం. చెతన్ భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలన్నారు.

### బడ్జెట్లో ఏపీకి .....

## వరాల జల్లు కురిపించిన కేంద్రం..

**ప్రగతిశీల బడ్జెట్ అని హర్షం వ్యక్తం చేసిన చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 01: కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన2025-బడ్జెట్ ప్రగతిశీల బడ్జెట్ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాదరావు కొనియాడారు. నూతన ఏడాదిలో ఈ బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు..,మోదీ సర్కార్ వరాలు జల్లు కురిపించడం పై హర్ష వ్యక్తం చేశారు. రాష్ట్రానికి గేమ్ ఛేంజర్గా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణవ్య యం అంచనాలను సవరించేం దుకు కేంద్రం ఎట్టకేలకు ఆమోదం తెలిపింద ని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..,గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించి నట్లు పేర్కొన్నారు.విశాఖ పోర్టు కు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికం గా ఇస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చెప్పినట్లు వెల్లడించా రు. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులను ఇవ్వడం అభి నందనీయం అన్నారు.ఏపీకి ప్రాజెక్టుల వారీగా పరిశీలి స్తే...పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కురూ.3,295 కోట్లు,విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు,జీరో బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు,ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు,లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు,ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ. 240 కోట్లు,ఏపీ ఇరిగేషన్,లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజె క్టు 2వ దశకు రూ. 242.50 కోట్లు 2025 -ఆర్థిక బడ్జెట్లో కేటాయింపులు జరపడం ఆంధ్రప్రదేశ్ పై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆయన వివరించారు.



### ఘనంగా జర్నలిస్ట్ అసోసియేషన్ .....

## ఆఫ్ యూట్యూబర్స్ జిల్లా కార్యాలయం ప్రారంభం.




హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 01: హిందూపురం పట్టణంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. జై యూనియన్ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు హిందూపురంలో జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసినట్టు జై యూనియన్ రాష్ట్ర నాయకులు చాంద్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త మరియు డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయతుల్లా మరియు ఎంఈ కిఫాయతుల్లా, పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి విచ్చేశారు. కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎం.ఈ కిఫాయతుల్లా చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమాలు చేపట్టి యూట్యూబ్ రిపోర్టర్ల తో ముఖ్య అతిథులు కాసేపు ముచ్చటించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ హిందూపురంలో జై యూనియన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని వారు అన్నారు. రాబోయే రోజుల్లో హిందూపురం, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా దక్షిణాది రాష్ట్రాలలోనే వార్తా విశేషాలను ప్రజలకు చేరవేస్తూ యూట్యూబ్ జర్నలిస్టులు మరింత అభివృద్ధిలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి మాళప్ప, బి అంజప్ప, ఎం జె ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగరాజు, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ రిపోర్టర్లు రాష్ట్ర ఈసీ మెంబర్ షేక్ చాంద్ భాష నాగరాజు మరియు జిల్లా కార్యదర్శి హనుమంతరాయప్ప, జిల్లా ఉపాధ్యక్షురాలు శశికళ, జిల్లా కోశాధికారి నరసింహులు, జిల్లా ఈసీ మెంబర్స్ నవీన్ కళ్యాణ్, కె యాసిన్ మాలిక్, శంకర్, రామస్వామి, జై యూనియన్ సభ్యులు మహేష్, మల్లికార్జున, అశ్వర్థ నారాయణ, ఉష, మంజునాథ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

### ఎన్.ఎస్.యూ.ఐ పై ....

## అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

### ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ




పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 01: అన్నమయ్య జిల్లా పీలేరు ఎన్.ఎస్.యూ.ఐ పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ హెచ్చరించారు.ఈ సందర్భంగా పీలేరులో అమృత్ తేజ మాట్లాడు తూ జనవరి 27న ఎన్.ఎస్.యూ.ఐ పేరు చెప్పుకొని పుంగనూరు నియోజ కవర్గం లోని కొన్ని విద్యాసంస్థల్లోకి వెళ్లి వారిని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు నా దృష్టికి రావడం జరిగింది చేయడం.ఈ విషయంపై స్పందించిన ఆయన ఎన్.ఎస్.యూ.ఐ విద్యార్థి సంఘానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఏ వ్యక్తులైన విద్యా సంస్థల దగ్గరికి వెళ్లి బెదిరించే ధోరణితో వ్యవహరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రెస్ నోట్ అనేది జరిగింది. ఇది ఇలా నడుస్తుండగా గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తెలుపుకున్నట్టు స్థానిక పీలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోమశేఖర్ రెడ్డి ఎన్.ఎస్.యూ.ఐ నాయకులపై బురద చల్లడం సిగ్గుచేటుని అన్నారు.ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్.ఎస్.యూ.ఐ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా నేడు ప్రెస్ నోట్ ఇవ్వడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ఈరోజు పత్రిక ముఖంగా సోమశేఖర్ రెడ్డికి ఒకటే సవాల్ విసురుతున్న అమృత్ తేజ గాని లేదా ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు గాని ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఎవరినైనా బెదిరించినట్టుగానే లేదా వారితో అసభ్యంగా ప్రవర్తించినట్టుగాని నిరూపిస్తే స్వయంగా తానే రాజీనామా చేస్తానని అమృతేజ సవాల్ విసిరారు.లేని పక్షంలో ఎన్.ఎస్.యూ.ఐ పై అసత్య ఆరోపణ చేసిన నువ్వు నీ ఇన్చార్జ్ పదవికి రాజీనామా చేస్తావా అని ప్రశ్నించారు.

## ఆప్ కు ఊహించని షాక్

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. వరుసగా పార్టీని వీడుతున్నారు ఆప్ ఎమ్మెల్యేలు. శుక్రవారం (జనవరి 31) ఒక్కరోజే ఆప్ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎమ్మెల్యేలందరి టిక్కెట్లను రద్దు చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్‌కు ఐదు రోజుల ముందు త్రిలోక్‌పురి ఎమ్మెల్యే రోహిత్ కుమార్, మెహ్రౌలీ ఎమ్మెల్యే నరేష్ యాదవ్, కస్తూర్బానగర్ ఎమ్మెల్యే మదన్ లాల్, పాలెం ఎమ్మెల్యే భావన గౌర్, జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి ఆప్‌కి గుడ్ బై చెప్పారు.ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారందరికీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు రద్దు చేసింది. కాగా, వీరితో పాటు బిజ్వాసన్ నుండి బివిస్ జూన్, ఆదర్శ్ నగర్ నుండి పవన్ శర్మ కూడా రాజీనామా చేశారు.రాజీనామా చేసిన ఎమ్మెల్యేలుః భావనా గౌర్ ? పాలం నరేష్ యాదవ్ ? మెహ్రౌలీ రాజేష్ రిషి ? జనక్‌పురి మదన్ లాల్ ? కస్తూర్బా నగర్ రోహిత్ మెహ్రౌలియా ? త్రిలోక్‌పురి ః బా జూన్ ? బిజ్వాసన్ పవన్ శర్మ ? ఆదర్శ్ నగర్కుమార్ తన రాజీనామా లేఖలో అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. “మీ మాటలు నమ్మి, నా సంఘం ఏకపక్షంగా మీకు మద్దతు ఇచ్చింది. దాని ఆధారంగా ఢిల్లీలో మూడుసార్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. ఇంత జరిగినా కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలకలేదు. 20 ఏళ్లుగా పచ్చి ఉద్యోగాలు చేస్తున్న వారికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వలేదు. నా సొసైటీని రాజకీయ ఆశయాలను నెరవేర్చుకోవడానికి ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నారు.” అంటూ కేజ్రీవాల్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా రాజీనామా లేఖను వెల్లడించారు.మదన్‌లాల్ అసెంబ్లీ స్పీకర్ రామ్‌నివాస్ గోయల్‌కు రాసిన లేఖలో, “నేను ఢిల్లీ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను. నేను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.. మీపైనా, పార్టీపైనా నాకు నమ్మకం పోయింది” అని కేజ్రీవాల్ లేఖలో భావన గౌర్ రాశారు.జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి కూడా ఆప్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ తన రాజీనామా లేఖలో ఇలా రాశారు, “అన్నా హజారే ఉద్యమం నుండి పుట్టి, ఢిల్లీని అవినీతి రహితంగా మార్చడానికి అరవింద్ కేజ్రీవాల్ స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు అవినీతితో నిండిన పార్టీగా మారింది. అందుకు నేను చాలా బాధపడుతున్నాను. బరువెక్కిన హృదయంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నాను.” అంటూ రాసుకొచ్చారు.నరేష్ యాదవ్ తన రాజీనామా లేఖలో “నేను నిజాయితీ రాజకీయాల కోసమే ఆమ్ ఆద్మీ పార్టీలో చేరాను, కానీ నేడు నిజాయితీ ఎక్కడా కనిపించడం లేదు” అని రాశారు.” మెహ్రౌలీలో 100 శాతం నిజాయితీతో పనిచేశాను. ఆప్ అవినీతి ఊబిలో కూరుకుపోయిందని ఢిల్లీ ప్రజలకు తెలుసు.” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### ఎస్సి, బిసి, మైనారిటీ కార్పొరేషన్ ల ద్వారా.....

## రుణాల మంజూరు

### మెరుగైన జీవనోపాధుల కల్పనే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 01: జిల్లాలో ఎస్సి, బిసి, మైనారిటీలకు మెరుగైన జీవనోపాధుల కల్పనలో భాగంగా ఎస్సి, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా విరివిగా ఋణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బ్యాంకర్ లకు సూచించారు. శనివారం ఎస్సి, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు పై సంక్షేమ శాఖ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎం పి డి ఓ లు, బ్యాంకర్ లతో జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సి, బిసి, మైనారిటీల జీవనో పాధులు మెరుగుపడడానికి రాష్ట్ర ప్రభు త్వం కృషి చేస్తున్నదని, బిసి కార్పొరేషన్ కింద అర్హత ఉన్న ఈబిసి, కమ్మ, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాల వారికి 50 శాతం సబ్సిడీ కింద ఋణాలు మంజూరు చేయ డం జరుగుతుందన్నారు. బిసి కార్పొరేషన్ ద్వారా 2,800 యూనిట్లకు సబ్సిడీ కింద రూ.61.25 కోట్లు ఋణాలు, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 916 క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ లకు రూ.14 కోట్లు మంజూరు చేయడం జరుగుందన్నారు. బి సి కార్పొ రేషన్ ల ద్వారా రుణాల మంజూరుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అయిందని, రుణాల కొరకు కుల ధృవీకరణ, రేషన్ కార్డు, వయసు, ఆధార్ కార్డు మరియు బ్యాంక్ ఖాతా కలిగిన వారు 30 జనవరి 2025 నుండి 07 ఫిబ్రవరి 2025 లోపు సచివాలయాల పరిధిలో డిజిటల్ అసి స్టెంట్ సహకారంతో %https://apobmms.dev.nidhi.apcfss.in%/ వెబ్ సైటు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఎస్ సి,మైనారిటీ కార్పొరేషన్ ల ద్వారా త్వరలో సబ్సిడీతో యూనిట్ల మంజూరుకు ఎంపీడీఓలు సన్నద్ధం కావాలని బ్యాంకర్ల కూడా సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఈడి బీసీ కార్పొరేషన్ శ్రీదేవి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య మైనారిటీ కార్పొరేషన్ ఈడీ హరినాథ రెడ్డి, ఎల్ డి ఎం హరీష్ ఉత్తర బ్యాంకుల ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓలు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## అమరాతి ఔటర్‌లో...

## మార్పులు

విజయవాడ : చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక.. అమరావతి పనులపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. గతంలో నిలిచిపోయిన పనులను మళ్లీ స్టార్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్రం సహకారంతో పలు ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. వీటి సంగతి అటుంచితే.. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. వీలైనంత త్వరగా దీని నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రయత్నాలు చేస్తోంది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి తాజాగా మార్గం సుగమమైంది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖకు చెందిన అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఓఆర్ఆర్‌కు ఆమోదం తెలిపింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో అప్రూవల్ కమిటీ నాలుగు చోట్ల స్వల్ప మార్పులను సూచించింది. దాని ప్రకారం మార్పులు చేసి.. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రతిపాదనలు పంపింది. వాటికి కూడా ఆమోదం లభించింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి దాదాపు వారం రోజుల్లో అధికారిక పత్రాలు అందుతాయని.. ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెబుతున్నారు..తాజాగా ఆమోదించిన అలైన్‌మెంట్ ప్రకారం.. ఔటర్ రింగ్‌రోడ్డు 189.4 కిలోమీటర్ల మేర ఏర్పాటు కానుందని అధికారులు చెబుతున్నారు.ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 22 మండలాల పరిధిలోని 87 గ్రామాల మీదుగా 6 వరుసల్లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరగనుంది.ఇటీవల ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్ఏఐ అధికారులు డ్రోన్ సర్వే చేశారు. ఈ సర్వేలో రెండు చోట్ల చేపల చెరువులు, ఒకచోట గోడౌన్, మరోచోట ?తర నిర్మాణం ఉన్నట్లు గుర్తించారు.కృష్ణా జిల్లాలో దుగ్గిరాలపాడు- జుజ్జూరు మధ్య, మైలవరం వద్ద, సగ్గూరు వద్ద, గుంటూరు జిల్లాలోని వేజెండ్ల-శలపాడు మధ్య మార్పులు చేయాలని అప్రూవల్ కమిటీ సూచించింది..ఔటర్ రింగ్ రోడ్డు తూర్పు భాగంలో.. కృష్ణా జల్లా వల్లూరుపాలెం-గుంటూరు జిల్లా మున్నంగి మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఒక వంతెన, పల్నాడు జిల్లా బలుసుపాడు కృష్ణా జిల్లా మున్నలూరు మధ్య 3.150 కిలోమీటర్ల మేర మరో వంతెన నిర్మించనున్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

**ఇంఛార్జి మంత్రి మరియు రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డి**



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 01: శ్రీకాళహస్తి రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్లు క్రమం తప్ప కుండా ఇంటి వద్దనే అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్న పలువురు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన దిశగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి పేద వారికి ఆసరాగా నిలుస్తోందని, ఎక్కడ చూసినా అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి ఉదయాన్నే పెన్షన్లు తమకు ఇస్తున్నారని, ప్రభుత్వం పట్ల పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, దేవాదా య ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శని వారం ఉదయం శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామ పంచాయతీ హరిజన వాడ నందు పలువురు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ కార్య క్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ .వెంకటేశ్వర్,శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తదితర సంబంధిత అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. వారు లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి పెన్షన్లను సచివాలయం సిబ్బంది. లబ్ధిదా రుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నా రా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే వారి ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామా జిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని మంత్రులకు తెలిపారు. ఊరందూరు గ్రామ పంచాయితీ ఊరందూరు హరిజన వాడ నందు పీ.సుబ్బమ్మ,జి.లక్ష్మమ్మ,బి.లచ్చ మ్మ లకు వితంతు పెన్షన్ రూ.4000 వంతున, టి. పోలయ్యకు వృద్ధాప్య పెన్షన్ రూ. 4000 ను, కె.గోపాల్ విభిన్న ప్రతిభా వంతునికి దివ్యాంగుల పెన్షన్ రూ.6000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారితో మాట్లా డి అందచేశారు. మంత్రులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మేలు కోరి వారి సమస్యలను అర్థం చేసు కుని దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల ను అందిస్తున్నారని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అని వివరించారు. ముఖ్య మంత్రి పెంచి ఇచ్చిన పెన్షన్లు వారి జీవనా నికి ఆసరాగా ఎంతగానో ఉపయోగ పడు తున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారికి పలువురు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారు లు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పిడి,డిఆర్డిఏ వెలుగు శోభన్ బాబు ఎంపిడిఓ రఫీ, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036